# విధుల్లో నిర్లక్ష్యం గండీడ్ జోనల్ అధికారికి షోకాజ్ నోటీస్

- డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సడన్‌గా పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి



4 లో

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట








గురువారం, డిసెంబర్ 11, 2025 పేజీలు: 6



# మొదటి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం..!

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజాజ్యోతి బ్యూరో)** జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి ప్రకటించారు. డిసెంబర్ 11న గండీడ్, మహమ్మదాబాద్, నవాబ్‌పేట్, రాజాపూర్, మహబూబ్‌నగర్ మండలాల్లో సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుండగా,

-మిగతా 4లో..

# ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలి

-తొలివిడత పంచాయతీ పోలింగ్ కు పటిష్టభద్రత -జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్

నాగర్ కర్నూల్
డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటిం చాలని,మొదటి విడత ఎన్నికలకు 900 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీసంగ్రామ్ సింగ్ అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలో పంచాయతీ ఎలక్షన్ లో మొత్తం 20 రెవిన్యూ మండలాలు,460 గ్రామ పంచాయతీలు,4102 వార్డులు ఉన్నాయని వనపర్తి జిల్లాలోని ఏదుల మండల పరిధిలోని

-మిగతా 4లో..



## ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 10 ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపడుతూ ప్రజలుతమ ఓటుహక్కును వినియోగించుకోవాలనిజిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రజలను కోరారుఅనుమతించబడిన 18 రకాల గుర్తింపు పత్రాలైనఓటర్ ఐడీ కార్డు,ఆధార్ కార్డు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,ఫోటోతో ఉన్న పోస్ట్ ఆఫీస్/బ్యాంక్ పాస్‌బుక్,కార్మిక మంత్రిత్వ శాఖ హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,పాన్ కార్డు,ఫోటోతో ఉన్న ఎస్సీ/ఎస్టీ/బీసీ కుల ధృవీకరణ పత్రం,ఇండియన్ పాస్‌పోర్ట్,ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్,కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు,ఎంపీ/ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ అధికారిక ఐడీ,దివ్యాంగుల గుర్తింపు కార్డు,రేషన్‌కార్డు,పట్టాదార్ పాస్‌బుక్,ఫోటోతో ఉన్న ఆయుధ లైసెన్స్ ఫ్రీడమ్ ఫైటర్ ఐడీ కార్డు,ఆర్జీఐ జారీచేసిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు ఈ 18 రకాల గుర్తింపు కార్డులను చూపించి ఓటుహక్కునువినియోగించుకోవచ్చని అన్నారు.



# ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలి

06 గ్రామపంచాయతీలలో మొత్తం క్రిటికల్ గ్రామపంచాయతీలు107 మొదటి విడతలో 33 క్రిటికల్ ఉన్నాయని,కల్వకుర్తి మండలంలో ఎక్కువగా 12 ఉన్నాయని,157 గ్రామాలలో ఎన్నికలు జరగాల్సి ఉండగా 17 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యాయని, మొదటి విడతలో 6 మండలాలలో ఎన్నికలు ఉన్నాయని మిగిలిన 140 గ్రామాలలో గురువారం జరిగే పోలింగ్ కోసం భారీ భద్రతను ఏర్పాటు
చేశామని,పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో మూడు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది.అవి ఈగలపెంట మండలంలోని మున్ననూర్ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ , బిజినపల్లి మండలంలోని మంగనూరు జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్,వెల్దండ మండల పరిధిలో
గల కోట్రా ఎక్స్ రోడ్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్
లు ఏర్పాటు చేశామని,వీటి ద్వారా ఇప్పటివరకు 1,53,000 రూపాయల నగదును సీజ్ చేయడం జరిగిందని,బెల్టు షాపులపై తనిఖీలు చేసి 150 లిక్కర్ నమోదు కేసులు చేసి 1470 లీటర్ల మద్యం ని సీజ్ చేయడం జరిగిందని,దీని విలువ సుమారు 6,90,522 రూపాయలు ఉంటుందని
అన్నారు.పంచాయతీ ఎన్నికలలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో 834
రౌడీ షీటర్స్,ట్రబుల్ మాంగెర్స్ బైండోవర్ చేయడం జరిగిందని,లైసెన్స్ కలిగినఉన్న 22 ఆయుధాలను జిల్లా ఆయుధ కారాగారంలో డిపాజిట్ చేయించడం జరిగిందని అన్నారు.నాగర్ కర్నూల్
జిల్లాలో ఈ మొదటి విడత ఎన్నికల పోలింగ్ లో భాగంగా మొత్తం 900 పోలీస్ అధికారులను బందోబస్తు కోసం వివిధ పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరిగిందని వారిలో 3 %టూ
%టీమ్స్ ,20 %ఖీూ% టీమ్స్,అడిషనల్ ఎస్పి-01, డిఎస్పీలు-04,సీఐలు-13,ఎస్సైలు-44,ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్ ర్యాంక్ అధికారులు 168 మంది కానిస్టేబుల్ 520 మంది,హెూంగార్డులు 100
మందిని కేటాయించడం జరిగిని ఎన్నికలలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా ఓటర్లు స్వేచ్ఛగా ఓటును వినియోగించుకునే విధంగా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ సంగ్రామ్ తెలిపారు.

**-సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరం:-**

గ్రామపంచాయితి ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోషల్ మీడియా పై నిరంతర నిఘ ఉంచామని, విద్వేష పూరిత పోస్టులు,ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు పోస్ట్ చేసినా,షేర్ చేసినా
వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

# విధుల్లో నిర్లక్ష్యం గండీడ్ జోనల్ అధికారికి షోకాజ్ నోటీస్

**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన గండీడ్ మండల జోనల్ అధికారిపై కఠిన చర్యలు ప్రారంభమయ్యాయి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి ఆ అధికారికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి గండీడ్ మండలంలోని విశ్వ భారతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఆకస్మికంగా పరిశీలించారు. ఉదయం 10.30 గంటలకు సెంటర్‌కి చేరుకున్న కలెక్టర్, పోలింగ్ బృందాలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ పరిస్థితిని పర్యవేక్షించారు.
ఈ సమయంలో జోనల్ అధికారిగా నియమించబడిన పంచాయతీరాజ్ విభాగం ఏఈ గండీడ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు రాకపోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం గమనించిన కలెక్టర్ వెంటనే షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం అస్సలు సహించబోమని, నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని ఎన్నికల అధికారి హెచ్చరించారు.
తదనంతరం, మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కూడా కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి, ఏర్పాట్లు, బృందాల సన్నాహాలను స్వయంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.
మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా, ఎటువంటి అంతరాయం లేకుండా జరగేలా పర్యవేక్షణ మరింత కఠినంగా కొనసాగించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

# మొదటి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధం

2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.
బుధవారం కలెక్టర్ విజయేందిర బోయి గండీడ్, మొహమ్మదాబాద్, రాజాపూర్, మహబూబ్‌నగర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయబడినట్లు కలెక్టర్ మీడియాతో తెలిపింది.
జిల్లాలో 5 మండలాల్లో 139 గ్రామపంచాయతీలలో 1188 వార్డ్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో 10 గ్రామపంచాయతీలలో 264 స్థానాలు, 129 గ్రామపంచాయతీలలో 923 వార్డ్ సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుందని తెలిపారు. మొత్తం 3,097 మంది పి.ఓ., ఓ.పి.ఓ.లను విధులకు నియమించారు. అదేవిధంగా 34 జోన్లకు రిజర్వులతో కలిసి 38 మంది జోనల్ అధికారులు, 46 రూట్లకు రిజర్వులతో కలిపి 48 మంది రూట్ అధికారులు నియమించబడ్డారు.
అన్ని డి ఆర్ సీ ల నుంచి పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతుండగా, పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు సామగ్రిని తీసుకున్న వెంటనే తమ పోలింగ్ కేంద్రాలకు చేరి ప్రాంగణం, పోలింగ్ కంపార్ట్మెంట్ తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, మైక్రో ఆబ్జర్వర్‌ల నియామకంతో పాటు కఠిన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.
ఈ విడతలో మొత్తం 1,60,308 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. 129 సర్పంచ్ స్థానాలకు 433 మంది, 923 వార్డ్ సభ్యుల స్థానాలకు 2,459 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని వెల్లడించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, ఎం.పి.డీ.ఓలు, తహశీల్దార్‌లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్



**గద్వాల, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**
గామ పంచాయితీ ఎన్నికలనువిజయవంతం చేసేందుకు ఆయా విధులు నిర్వహించే అధికారులు పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో గద్వాల మండలానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రిసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్
పేపర్స్ తో పాటు- పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించి తగు సూచనలు
చేశారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్ర్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీ-రియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్ర్యూషన్ కేంద్రంలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులు సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు
నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు- చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జడ్పీ డిప్యూటీ- సీఈవో నాగేంద్రం, గద్వాల ఎంపీడీవో శైలజ, తహసిల్దార్ మల్లికార్జున్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# చిన్నంబావి,మండలంలో 108 అంబులెన్స్ సేవలకు ఏడాది పూర్తి

## సేవలను పరిశీలించిన మండల ఎంపీడీవో

**చిన్నంబావి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తున్న 108 అంబులెన్స్ సేవలు చిన్నంబావి మండల కేంద్రంలో ప్రారంభమై ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా, ఎంపీడీవో ఆదర్శ గౌడ్ అంబులెన్స్‌ను పరిశీలించి సేవలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో అంబులెన్స్‌లోని వైద్య పరికరాలు, జీవన రక్షణ సామగ్రి పనిచేసే విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరికరాలు అన్నీ సక్రమంగా కండిషన్‌లో ఉన్నాయో లేదో పరిశీలించి, అత్యవసర కేసుల్లో ఎటువంటి ఆటంకాలు రాకుండా సేవలను నిర్వహించాలని సూచించారు.గత ఒక సంవత్సరంలో 1000కి పైగా కేసులు విజయవంతంగా రికవరీ చేశామని అంబులెన్స్ ఈఎంటి సిబ్బంది ఎంపీడీవో గారికి వివరించారు. డెలివరీ కేసులైనా, పాముకాటు, యాక్సిడెంట్, పైజన్ వంటి అత్యవసర పరిస్థితులైనా చిన్నంబావి మండలం నుండి సమీప జిల్లా ఆసుపత్రులకు తక్షణమే తరలించి అనేక ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు.ప్రజల ప్రాణరక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తున్న 108 సిబ్బందిని ఎంపీడీవో అభినందిస్తూ, “మీ సేవలు మండల ప్రజలకు ఆదరణ పొందాయి%ఔ% ఇదే క్రమంలో మరింత నిబద్ధతతో పని చేయాలి” అని పేర్కొన్నారు. మండల ప్రజలకు 24/7 అందుబాటులో ఉన్న 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీవో ఆదర్శ గౌడ్ మరియు ఈఎంటి బృందం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో రామస్వామి, శ్రీను గారు, 108 ఈఎంటీలు నరేందర్, మురళి, శ్రీధర్, రాఘవేంద్ర, రవి పాల్గొన్నారు. ఎంపీడీవో వారికి శుభాభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో ప్రజల్లో మరింత మంచి పేరు సంపాదించాలని సూచించారు.





# పేదల ఆరాధ్య దైవం పండుగ సాయన్న

## వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘనంగా నివాళులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాబిన్ హుడ్, పేద ప్రజల ఆరాధ్య దైవం పండుగ సాయన్న అని.. సమాజంలో అట్టడుగు వర్గాల కోసం క ృషిచేసిన మహనీయుడు పండుగ సాయన్న అని మక్తల్ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ అన్నారు. పండుగ సాయన్న వర్ధంతి పురస్కరించుకొని బుధవారం రోజు మక్తల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక భవనంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా నాయకులు కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ భూస్వాములు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు సంపాదన పంచిపెట్టి, బహుజన గుండెల్లో ఆరోగ్య దైవంగా పండుగ సాయన్న నిలిచారని కొనియాడారు. నేటికీ పల్లెల్లో పండుగ సాయన్న పేరిట పాటలను ప్రజలు పాడుకుంటూ... వాటి రూపంలో ఆయన సజీవంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకటేష్, గుంతల శివకుమార్, చీరాల నరసింహామూర్తి, కున్ని నాగేందర్, కావలి రాజేందర్, వాకిటి హన్మంతు,కావలి బుజ్జప్ప, సాయిలు బుజ్జప్ప, మామిళ్ల ప ృథ్వీరాజ్, కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత




**అడ్డాకుల. డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కందూరు గ్రామానికి చెందిన ఎం.డి కటిక ఖాజా అనారోగ్యంతో బుధవారం మ ృతి చెందారు.
విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందూర్ రమేష్ మ ృతికి సంతాపం తెలుపుతూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ తోకల శ్రీనివాస రెడ్డి, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, కందూర్ మాజీ ఉపసర్పంచ్ కాటవరం శంకర్, బిఆర్ఎస్ విలేజ్ ప్రెసిడెంట్ కదిరి శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ నూతన సర్పంచ్ అభ్యర్థి బజార్ లక్ష్మీ నాగరాజు, బొక్కలి నాగయ్య, మున్నూరు రామక ృష?, కదిరి చెన్నయ్య, నేరేడు కొమ్ము మల్లేష్, నేరేడు కొమ్మ లక్ష్మయ్య, ఇండ్ల ఓంకార్, జంగం శ్రీను, వీరమల్ల రమేష్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మందిపల్లి గ్రామంలో జోరుగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సురేందర్ రెడ్డి



**డిసెంబర్-10 ధన్వాడ(ప్రజా జ్యోతి)** ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో ఎన్నికల జోరు కొనసాగుతోంది గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సురేందర్ రెడ్డి బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు గ్రామ ప్రజలను కలుసుకుని వారి సమస్యలు అవసరాలు తెలుసుకున్నారు ఈ సందరరేగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివ ృద్ధి కోసం నిరంతరం కష్టపడతానని హామీ ఇచ్చారు. మౌలిక వసతుల అభివ ృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత సి సి రోడ్డు ల నిర్మాణం తాగునీటి సౌకర్యం, డ్రైనేజ్ వ్యవస్థ, వీధి లైట్లు తదితర అంశాలను మెరుగుపరుస్తానని తెలిపారుఅలాగే గ్రామంలోని పేద ప్రజలకు అండగా ఉంటానని, సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా క ృషి చేస్తానని అన్నారు మహిళా సంఘాలు యువత రైతుల అభివ ృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారుప్రచారంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి తమ సమస్యలను వివరించారు సురేందర్ రెడ్డి వారికి ధన్యవాదాలు తెలియజేసి తమ మద్దతు లభిస్తే గ్రామం అభివ ృద్ధి పథంలో ముందుకు సాగుతుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు

# శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**గద్వాల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):** శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రాజ వంశీయులు శ్రీ వెంకటాద్రి రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 12 వరకు జరగనున్నాయి.ఈ సంద రరేగా బుధవారం ఉదయం పుణ్యా వచనం అంకురా రోహ ణం,ధ్వజా రోహణ,బేరి పూజ,హెూమం ఘనం గా నిర్వహించారు. సాయ ంత్రం కళ్యాణోత్సవం ప్రసాద వితరణ జరుగుతాయని రాజవంశీయులు శ్రీ వెంకటాద్రి రెడ్డి తెలియజేశారు.11న నిత్య హెూమం సాయంత్రం రథోత్సవం స్వామి వారి సేవ ఊరేగింపు,ఉంజల్ సేవ, ప్రసాద వితరణ,12న పారువేట,తీర్థావళి,నాగవల్లి, పూరా? హుతి,దేవతా విసర్జన కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాద్రి రెడ్డి దేవాలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

# నస్రుల్లాబాద్‌లో మార్పు కోరుకుంటున్న ప్రజలు

## 40 ఏళ్ల కుటుంబ పాలనకు ముగింపు సమయం వచ్చిందంటూ ఆగ్రహం

**జడ్చర్ల, డిసెంబర్ 10, ప్రజా జ్యోతి** నసురుల్లాబాద్ గ్రామంలో ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. గ్రామ రాజకీయాల్లో దాదాపు నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న కుటుంబ ఆధిపత్యానికి ఈసారి తెరదించాలని ప్రజల్లో పెరుగుతున్న భావన స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామ అభివృద్ధి నిలిచిపోయిందనే అసంతృప్తి, మార్పు కోసం ఎదురు చూస్తున్న ఆశలు, ఈ ఎన్నికలను మరింత ప్రాధాన్యంతో మలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం చోటుచేసుకున్న ఒక ఉద్రిక్త ఘటన గ్రామాన్ని కలవరపరిచింది. గ్రామానికి చెందిన కాగుల శివ ఒక సీడ్స్ షాపులో పని చేస్తుండగా, స్థానికంగా ప్రభావం కలిగిన ఒక వర్గం అతనిపై తమ అభ్యర్థికి ఓటు వేయాలని ఒత్తిడి తెచ్చినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఓటు వేయమని చేసిన ఒత్తిడిని శివ స్పష్టంగా నిరాకరించడంతో పరిస్థితి ఉద్రిక్తం మారి, అతనిపై దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ దాడిని గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన వెనుక ప్రత్యర్థి అభ్యర్థి నెపథ్యంగా ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నిర్మల ఆరోపించారు. బాధితుడు శివ ఫిర్యాదు మేరకు బీఆర్ఎస్‌కు చెందిన ప్రనిల్ చందర్‌పై జడ్చర్ల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు సమాచారం. ఈ సంఘటనతో గ్రామంలో రాజకీయ ఉద్రిక్తత మరింత పెరిగింది. గ్రామాభివృద్ధికి కట్టుబడి పారదర్శకంగా పనిచేస్తానని చెబుతున్న నిర్మలపై ప్రజాభిమానం రోజురోజుకు పెరుగుతూ ఉండటమే ప్రత్యర్థి వర్గానికి అసౌకర్యం కలిగిస్తున్నదని గ్రామస్తులు అంటున్నారు. “ఈసారి ఏం జరిగినా మార్పు కావాలి%ౌ% 40 ఏళ్ల కుటుంబ పాలనకు ముగింపు పలకాల్సిందే” అని అనేక మంది గ్రామస్థులు స్పష్టంగా అభిప్రాయపడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో మార్పు పట్ల ప్రజల్లో ఉన్న ఆశావహ దృక్పథం కాంగ్రెస్ అభ్యర్థి నిర్మల వైపు గాలి వీచుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నస్రుల్లాబాద్ గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించగల కొత్త నాయకత్వమే ఇప్పుడు ప్రజల ప్రధాన ఆకాంక్షగా మారింది.



# మాచినేనిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మాందాపురం నరసింహ

**కొల్లాపూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి** అమూల్యమైన ఓటునుకత్తెర గుర్తు కు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో మాచినేనిపల్లి గ్రామ ప్రజలు గెలిపిస్తారని కోరుతున్న మరియు అదేవిధంగా మాందాపురం నరసింహ కష్ట సుఖాల గురించి తెలిసినోడే ప్రజల బాధలు అర్థం చేసుకుంటాడు నిత్యం ప్రజల గురించి ఆలోచన చేస్తాడు కాబట్టి మాచినేనిపల్లి గ్రామ ప్రజలు మాందాపురం నరసింహ ను గెలిపిస్తారని కోరుతున్న మరియు అదే విధంగా ఆపద అంటే అర్ధమ రాత్రి పిలిచిన లేచి వచ్చే గుణం ఉన్న మాందాపురం నరసింహ కాబట్టి మాచినేనిపల్లి గ్రామ ప్రజలారా మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు వేసి వేయించి గెలిపిస్తారని మనసూర్తిగా కోరుతున్నా



# మంత్రోనిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేసిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి ఎన్ రవి కుమార్

**డిసెంబర్-10 ధన్వాడ (ప్రజా జ్యోతి)**

ధన్వాడ మండలం మంత్రోనిపల్లి గ్రామంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి ఎన్ రవి కుమార్ బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారుఈ సందరరేగా రవి కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనకు మద్దతు అందిస్తే మంత్రోనిపల్లిని అన్ని విధాలుగా అభివ ృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రామంలో ఉన్న తాగునీటి సమస్య డ్రైనేజ్ సి సి రోడ్డు మరుగుదొడ్లు మొదలగు సదుపాయాలు అలాగే వీధి లైట్ల ఏర్పాటు వంటి మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారుఅలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హులైన వ్యక్తికి చేరేందుకు సర్పంచ్‌గా పనిచేస్తానని చెప్పారు ప్రజల నుండి మంచి స్పందన లభించగా రవి కుమార్ వారికి క ృతజ్ఞతలు తెలిపారు తమ మద్దతు



ఆశీర్వాదంతో విజయం సాధించి గ్రామ అభివ ృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు

## 6 గ్యారంటీలు 60 అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-సింగల్ విండో సొసైటీ రైతుల రుణమాఫీ కాని రైతులు 495 మంది**
**-ఇద్దరమ్మా ఇండ్ల పేరుతో ప్రజలను మోసం**
**-కల్యాణ లక్ష్మి తులం బంగారు ఎక్కడ**
**-మహిళలకు 2.500 ఎక్కడ**
**-మహిళలకు స్కూటీలు గుండు సున్న**
**-నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి గంగ పాలు**
**-వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ వికలాంగులకు 6000 ఫింషన్ వట్టి డబ్బా**
**-పెంట్లవెల్లి గ్రామ ప్రజలు బలపరిచిన**
**టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మురిపాకుల చిట్టెమ్మ భర్త సురేందర్ గౌడ్**



**కొల్లాపూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రంలో సింగల్ విండో సొసైటీ రైతు రుణమాఫీ కానీ రైతులు 495 మంది పెండ్లవెల్లి మండల పరిధిలో ఉన్న ఎనిమిది గ్రామపంచాయతీలో ఉన్న రైతులకు నాటి నుండి నేటి వరకు రైతు రుణమాఫీ కాలేదని పలుసార్లు ప్రభుత్వాలకు అధికారులకు లిఖితపూర్వకంగా మొరపెట్టుకున్నారు. గ్రామంలో చాలామంది అధికార పార్టీ సర్పంచ్లు గెలిపించుకుంటే గ్రామ అభివ ృద్ధి పడుతుంది అని ప్రచారం చేస్తున్నారు అది ఒట్టి భ్రమ సర్పంచు ఎవరు గెలిచినా గ్రామానికి రావలసిన నిధులు ఆగం ఇది ఎవరి క ృపా ఎవరి పార్టీ అనుగ్రహం కాదు ఇది మన రాజ్యాంగం హక్కు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 %ష్ట్ర% మరియు తెలంగాణ ప్రెసిడెంట్ రాజా కౌంటర్ 2018 స్పష్టంగా గ్రామ పంచాయితీకి నిధులు ఇవ్వడం ప్రభుత్వ యొక్క చట్టబద్ధత బాధ్యత రాజ్యాంగబద్ధంగా అంబేద్కర్ కల్పించారు పార్టీ చూసి నిధులు ఆపడం చట్ట విరుద్ధం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం ఇది తెలియక చాలామంది గోల్మాల్ ప్రచారాలు చేస్తున్నారు అధికార పార్టీ వాళ్లు ప్రజలను భయపెట్టడానికి చేసే రాజకీయ ట్రిక్కు తప్ప వాస్తవం ఏమి కాదు అధికారము ఉన్న లేకపోయినా గ్రామ పంచాయతీకి నిధులు సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే నిధులను అధికార పార్టీ ప్రభుత్వం ఆపే అధికారాలు లేవు ఆలోచించండి మేధవులారా ఆలోచించండి ప్రజలారా.

లెక్కలేని నాయకత్వం వద్దు లెక్క చెప్పే నాయకత్వం కావాలి గ్రామ మేధావులారా ప్రజలారా ఆలోచించండి ఇప్పుడు వేషం మార్చి గుంట నక్కల మాదిరి వస్తున్నారు కేవలం వీళ్లు అవకాశవాదులు మాత్రమే నీతిమాలిన రాజకీయాలు డబ్బు తినే పాలన వద్దు పద్ధతి నడిపే పాలన కావాలి.ఒకరికి లాభం చేసేది కాదు ఊరంతా లాభం చేసేవారు కావాలి. పాత పాలనకు పులిస్టాప్ కొత్త అభివ ృద్ధి పాలన గ్రామంలోచేసుకుందాం.కాంగ్రెస్ ప్రభుత్వము రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వ ృద్ధులకు మహిళలకు వికలాంగులకు వితంతులకు 4000- 6000. అదేవిధంగా కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం మరియు ఇందిరమ్మ ఇండ్లు పెంట్లవెల్లి మండల కేంద్రంలో వచ్చిన ఇండ్లను కూడా ఇలాంటి నుండి నేటి వరకు పంపిణీ భూమి పూజ కార్యక్రమాలు కూడా ఏ ఒక్క గ్రామంలో జరగలేదు. స్థానిక లోపల బాడీ ఎలక్షన్లో మాయ మాటలు చెప్పి గారడితో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వ సర్పంచ్ అభ్యర్థులు గెలవాలని గ్రామాలలో ప్రయత్నాలు చేస్తున్నాం కానీ ఆరు గ్యారెంటీలు ఇచ్చిన హామీలను ప్రజల వద్ద ఒకటి నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు గ్రామాలలో పథకాలు అమలు కాలేదు అని ప్రజలు ప్రభుత్వాన్ని ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివ ృద్ధి గత టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు చేసిన అభివ ృద్ధి పనులే గ్రామాలలో ఉన్నవి తప్ప కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల సమయంలో ఒక్క పని కూడా గ్రామాలలో జరగలేదని మాట్లాడారు.రైతు పగలు రాత్రి కష్టపడితేనే పంట పండుతుంది సాగు చేసేటప్పుడు రైతు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు మంచి నాణ్యత గల విత్తనాలు దొరకడం వ్యవసాయానికి అవసరమైన పరికరాలు సరైన వాతావరణం వంటి పలు ఇతర అంశాలు ప్రభుత్వము సకాలంలో అందించడం లేదని ప్రభుత్వంపై నిజమెత్తారు.

మొదటి కారణం భూమి ధ ృవీకరణ చేయించకపోవడం కావచ్చు ఈ పని చేయించకపోతే మీ వాయిదా నిలిచిపోయే అవకాశం ఉంది వాయిదా ప్రయోజనం అందకపోవడానికి రెండవ కారణం ఈ-కేవైసీ ఈ. కే. య్.సి.పూర్తి చేయకపోవడం కావచ్చు ప్రభుత్వం పంపిస్తున్న డబ్బు సరైన వ్యక్తికే అందుతుందా లేదా అని తనిఖీ చేయడం కోసం కేవైసీ చేస్తారు మీరు ఈ పని పూర్తి చేయకపోతే మీ వాయిదా ఆగిపోయి ఉంటుంది.పెంట్లవెల్లి బాపనుకుంటా నిమోదు కట్ట డబల్ రోడ్డు గంగమ్మ గుడి దగ్గర ఉన్న బ్రిడ్జి మురికి కాలువలు సిసి రోడ్లు పరిశుభ్రత వీటి అన్నింటి పైన ఖచ్చితంగా గ్రామ అభివ ృద్ధి కొరకు ప్రజల పక్షాన నిరంతరము ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఉంటారని మాట్లాడారు.పెంట్లవెల్లి మండలం ఏర్పడిన తర్వాత మండల ఆఫీసులు లేకపోవడం దురద ృష్టకరం యువతకు ఉపాధి లేక వలసలు వెళ్లే దౌర్భాగ్య పరిస్థితి పెండ్లవెల్లికి దక్కింది గ్రామ అభివ ృద్ధి కొరకు నిరంతరంజె పాటు ప్రజల ప్రక్షాళన కొట్లాడి ప్రభుత్వ మెడలు వచ్చి గ్రామాన్ని అభివ ృద్ధి వాటర్ ట్యాంకీలు గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని మనవి.

## లింగన్నపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి జనాశీర్వాదం కోరిన యం యస్ ఆర్

**- కత్తెర గుర్తుకు ఓటేయండి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్‌నే గెలిపించండి**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

హన్వాడ మండలంలోని లింగన్నపల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారానికి ఊపు చేరింది. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరేపల్లి సురేందర్ రెడ్డి బుధవారం భారీగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. లింగన్నపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి శశ్మితకు, కత్తెర గుర్తుకు ఓటేయాలని ప్రజలను ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే విజయాన్ని అందించాలని యం యస్ ఆర్ పిలుపునిచ్చారు.

ప్రజలు భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## తమను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.

### సంక్షేమ పథకాలు, పెన్షన్లు , డ్రైనేజీ, మౌలిక వసతులతో గ్రామస్తులు సతమతం.



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**

గత పాలకులు వీపనగండ్ల గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా అంధకారంలోకి నెట్టారని, గ్రామ సర్పంచ్ గా మీసాల రామన్న బలపరిచిన అభ్యర్థి, మీసాల రేణుక ఎల్లేష్ అన్నారు. బుధవారం వివిధ వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు సర్పంచ్ అభ్యర్థి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మీసాల రేణుక ఎల్లేష్ మాట్లాడుతూ గత పాలకులు గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా, సంక్షేమ పథకాలను అర్హులైన వారికి ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువస్తున్నారు. గ్రామ అభివృద్ధికై సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాము తమకు ఒక్క అవకాశం ఇస్తే గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరించి, ఆదర్శ గ్రామం చేయుటకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. బ్యాలెట్ పేపర్లోని సీరియల్ నెంబర్ 5. లేడీస్ పర్సు గుర్తుపై ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్వలో సర్పంచ్ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

### అధికార పార్టీ అభ్యర్థిగా హనుమంత రెడ్డి



**నర్వ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రము గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం బుధవారం పోటా పోటీగా జరిగింది అధికార పార్టీ అభ్యర్థిగా తీలేటి హనుమంత రెడ్డి, వాజపా అభ్యర్థిగా వావిళ్ళ వెంకటేశ్వర రెడ్డి, భాజపా రెబల్ అభ్యర్థిగా వావిళ్ళ నరేందర్ రెడ్డిల మధ్య త్రిముఖ పోటీ కొనసాగుతుంది తమ గుర్తులతో ఇంటింటి ప్రచారంలో వాడవాడల్లో ముమ్మరంగా వారి వారి మద్దతుదారులు వాడవాడలో ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు గుర్తులను చూపుతూ తనకే ఓటేయాలని తమ తగిన శైలిలో గ్రామాభివృద్ధిపై హామీలు కురిపిస్తున్నారు, ఓటర్లను ప్రాదేయపడుతున్నారు, ఇంటింటి ప్రచారం చేపట్టారు, ఆ పార్టీల అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తల వార్డు సభ్యుల అభ్యర్థులతో గ్రామంలోని ఆయా వాడల్లో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు,

## బేతెస్థ హెూలీ చర్చ్ 7వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

న్యూ మోతినగర్‌లోని బేతెస్థ హెూలీ చర్చ్ 7వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.పి. మిథున్ రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాముల్, ప్రధాన స్పీకర్ డా. ఎం.వి. థామస్, ఫౌండర్ పృథ్వీరాజ్, పాస్టర్ తిమోతి రాజ్, మాజీ కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సిములు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అంకిరావుపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మేడిపల్లి కల్పనా రెడ్డి

-మాయల పకీరులు వస్తున్నారు జాగ్రత్త మాటల గారడికి మోసపోవద్దు
-గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్
-ఉచిత ఆరోగ్య శిబిరాలు
-విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు







**కొల్లాపూర్ డిసెంబర్ 10 ప్రజాజ్యోతి**

అంకిరావుపల్లి గ్రామంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు ఉచితంగా నా సొంత డబ్బులతో గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఉచితంగా గ్రామానికి అందిస్తాను గ్రామంలో చదువుకున్న విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణలకు ఏర్పాటు అందుబాటులో ఉండే విధంగా విద్యార్థులకు అందే విధంగా కృషి చేస్తాను గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజల ప్రక్షాళన ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేసి ప్రభుత్వాల మెడలు వంచి గ్రామ అభివృద్ధి కొరకు పోరాటం చేస్తాను గ్రామ అభివృద్ధి కొరకు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రభుత్వం పైన పోరాటానికి చివరికి నా ప్రాణ త్యాగమైనా సిద్ధం. గ్రామంలో ఎంతోమంది సర్పంచులను చూశారు కానీ మన గ్రామంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది ఒక్కసారి మహిళకు అవకాశం ఇచ్చి చూడండి మీ అమూల్యమైన ఓటుతో నాకు అవకాశం కల్పించండి. ఎందుకంటే గ్రామంలో సర్పంచ్కు వచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వానివి కావు బిజెపి కేంద్ర ప్రభుత్వానివి. మన గ్రామానికి బిజెపి అభ్యర్థి బలపరిచిన నన్ను ఆశీర్వదిస్తే కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడి మన గ్రామానికి నిధులు తెచ్చి గ్రామ అభివృద్ధికి ముందంజలో మండల స్థాయిలోనే నెంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దుతానని మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ మన గ్రామానికి ఉచిత రేషన్ బియ్యం జై కిసాన్ ద్వారా రైతుల అకౌంట్లో డబ్బులు భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు. కాంగ్రెస్ ప్రభుత్వము మాయ మాటలు చెప్పి ప్రజలకు లేనిపోని ఆరు గ్యారెంటీలను ఆశ కల్పించి ఒక్కటి నెరవేర్చలేదు ఇప్పుడు కూడా మన గ్రామంలో కాంగ్రెస్ ప్రచారము ఇల్లు ఇస్తాము అని చెప్తున్నారు కానీ ఒక్కరికి ఇల్లు ఇవ్వరు గతంలో వచ్చిన ఇండ్లు అని చెప్పింద్రు ఎంతమందికి ఇల్లు కట్టించినారు లెక్క చెప్పండి మీరు కూడా మీ ఇంటికి వచ్చి ప్రచారం చేసినప్పుడు కచ్చితంగా ఇండ్ల విషయము మాట్లాడండి. కల్యాణ లక్ష్మి తులం బంగారం వృద్ధులకు 4 వేల పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ ఎంతమందికి ఇచ్చినారు అని నిలదీయండి ఇది మీ బాధ్యత మీ హక్కు. మహిళలకు 2.500 నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి మన గ్రామంలో ఏ ఒక్కరికైనా లబ్ధి పొందినారా అని కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. ప్రతి ఇంటిలో చదువుకున్న విద్యార్థులు విద్యార్థినీలు చాలామంది ఉన్నారు భారత రాజ్యాంగ విలువలు తెలిసినవారు ఒకసారి ఆలోచన చేసి నీ తల్లిదండ్రులకు మీరు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారా ఆలోచన చేయండి మాయ మాటలు చెప్పి గారడీలు చేసి మిమ్ములను మోసం చేస్తున్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి అని అంటే భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి మేడిపల్లి కలపనారెడ్డిని మీ అమూల్యమైన ఓటు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమాధానం చెప్పండి. గ్రామంలో ఏ పార్టీకి మీరు భయపడొద్దు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో ఉన్నది మన గ్రామానికి అభివృద్ధి కావాలి అంటే కేంద్రం నుండి నిధులు రావాలి కాబట్టి మన గ్రామం భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేడిపల్లి కల్పనా రెడ్డి ని ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి చేసుకుందాం.

# మొలచింతలపల్లి గ్రామ ప్రజలు బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ అభ్యర్థి మేకల వరలక్ష్మి భర్త శ్రీనివాసులు

### గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు గుండు సున్నా

**కొల్లాపూర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండలం ఉన్న మొలచింతలపల్లి గ్రామపంచాయతీ ప్రజలు బలపరిచిన అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ మేకల వరలక్ష్మి భర్త మేకల శ్రీనివాస్ గుర్తు ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మేకల వరలక్ష్మి గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ మేకల శ్రీనివాస్ మరియు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ సర్పంచి అభ్యర్థి మేకల వరలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో



వీధిలైట్లు వాటర్ ట్యాంకీలు పైపులైన్లు డ్రైనేజీ కాలువలు అభివృద్ధి పరచే విధంగా గ్రామానికి ఎల్లవేళలా కృషి చేస్తాను.

# "ఎల్లం బాయి తండాలో కాంగ్రెస్ ప్రచారానికి ఊపు

### - సర్పంచ్ అభ్యర్థి రమేష్‌కు నాయకుల మద్దతు

**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

హన్వాడ మండలం ఎల్లం బాయి తండాలో పంచాయతీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. మహబూబ్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరేపల్లి సురేందర్ రెడ్డి , జిల్లా ఒలింపిక్స్ సంఘం అధ్యక్షుడు, న్యాయవాది ఎన్ పీ వెంకటేష్, రాష్ట్ర టీపీసీసీ జనరల్ సెక్రటరీ వినోద్ కుమార్ గ్రామంలో ప్రచారంలో పాల్గొన్నారు.నాయకులు జనసమూహాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రమేష్‌కు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి విజయవంతం చేస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం మరింతగా గ్రామానికి చేరుతుందని వారు చెప్పారు. గ్రామ ప్రజలతో సమావేశాలు, ఇంటింటి ఆరబోతతో ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది.



# అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి

### - టిడీగుట్టలో స్వామి వారికి ప్రత్యేక పూజలు



**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

జిల్లా కేంద్రంలోని టిడీ గుట్టలో ఘనంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.పి. మిథున్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, అయ్యప్ప సేవచేసే భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తుల నడుమ జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేకంగా సాగింది.

# విద్యార్థులు మొబైల్ వాడకంలో జాగ్రత్తలు పాటించాలి

### -డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య




**నాగర్ కర్నూల్: డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారంజిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో చైల్డ్ లీగల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ప్రధాన అతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరై ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని,మొబైల్ ఫోన్ వాడకంలో జాగ్రత్త పాటించాలని,అనుమానాస్పదమెసేజ్‌లు,వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయొద్దని,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నతస్థానం సాధించాలన్న పిలుపునిచ్చారు. మైనర్ బాలికల రక్షణకు పోక్సో చట్టం కీలకమని సమస్యలుంటే షీ టీం లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలని,ఉచిత సహాయం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.సదస్సులో పాఠశాల ఇంచార్జ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్లపై పరిశీలకురాలి పర్యవేక్షణ

### - మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు సమీక్ష

**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మహబూబ్ నగర్ రూరల్ మండలం, రాజాపూర్ మండలాల్లో ఎన్నికల ఏర్పాట్లను సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ దేవి బుధవారం సమీక్షించారు. రెండు మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించి పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేస్తున్న పోలింగ్ సామాగ్రిని పరిశీలించారు.రాజాపూర్ మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, మహబూబ్ నగర్ రూరల్ మండలంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద ఏర్పాట్లను ఆమె తనిఖీ చేశారు.

11 డిసెంబర్ జరిగే తొలి విడత ఎన్నికల దృష్ట్యా పోలింగ్ సిబ్బంది హాజరు, సామాగ్రి పంపిణీ, భద్రతా ఏర్పాట్లు, సమన్వయ వ్యవస్థలపై పరిశీలకురాలు సమగ్రంగా సమాచారం సేకరించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అన్ని చర్యలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించినట్లు తెలిసింది.



# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి

**- గువ్వలోనిపల్లి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి**
**-సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

గువ్వలోనిపల్లి గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి చూపిస్తామని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ పేర్కొన్నారు. బుధవారం గువ్వలోనిపల్లి గ్రామంలో ప్రచారంలో భాగంగా ప్రతి గడప గడపకి వెళ్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తద్వారా నన్ను ఆశీర్వదించి సర్పంచుగా ఎన్నుకోవాలని గ్రామ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. నాయకులతో కలిసి సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మా భర్త పానుగంటి నరసింహ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందడం జరిగిందని ఆమె వ్యాఖ్యానించారు. తద్వారా గ్రామ ప్రజలు ఈసారి మమ్మల్ని సర్పంచ్గా ఆశల దిస్తే గ్రామంలో మౌలిక వసతులతో పాటు విద్య వైద్యం యువతకు ఉపాధి కల్పన కల్పిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గ్రామంలో పారిశుద్ధ్య లోపం లేకుండా గ్రామం పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ తో పాటు పుష్కర ఘాటు కొరకు ప్రయత్నాలు కొనసాగిస్తామన్నారు. గ్రామంలో గోశాల ఏర్పాటు చేసి, ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డు వచ్చే విధంగా పరిపాలన అందిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. గతంలో మేము సేవా కార్యక్రమంలో భాగంగా దిండి గ్రామంలో సాయిబాబా టెంపుల్ నిర్మాణం చేయడం జరిగిందని అదే స్ఫూర్తితో గ్రామంలో నూతనంగా అంజనేయ స్వామి ఆలయం ఏర్పాటు చేశామని రాబోయే రోజుల్లో గ్రామంలో ప్రతి గడపకు పేదలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తామని కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పానుగంటి శ్రీదేవి నరసింహ స్పష్టం చేశారు. కాగా గ్రామంలో 860 ఓట్లు ఉన్నాయని వార్డ్ మెంబర్లు 8 మంది ఉండగా అందులో ఏడు మంది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం ఎన్నిక అయ్యారని మిగతా ఒక వాడు కు సర్పంచ్ స్థానానికి పోటీ జరుగుతుందని తద్వారా గ్రామ ప్రజలు గ్రహించి తమను గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట గ్రామ ప్రజలు యువకులు, వృద్ధులు , తదితరులు ఉన్నారు

## భయభ్రాంతులు లేకుండా ఓటు వేయండి

**-ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా జరుగుతాయి**
**- కోడూరులో పోలింగ్ కేంద్రాల పరిశీలన: ఎన్నికల భద్రతపై పటిష్ట ఏర్పాట్లు - జిల్లా ఎస్పీ జానకి**



**మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గురు వారం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కోడూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ దరావత్ జానకి గురువారం పరిశీలించారు. ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆమె వెల్లడించారు.ప్రజలు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయడానికి పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని ఎస్పీ జానకి తెలిపారు. గ్రామాల్లో మొబైల్ పార్టీలు, పికెటింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు, పోలీస్ పహారా వంటి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు."ప్రతి ఓటరు ధైర్యంగా ముందుకు వచ్చి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవాలి. ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాత వాతావరణంలోనే జరుగుతాయి" అని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశీలనలో రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్‌కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఏజోష్ణ పరమేష్





**- గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి**
**-మహిళల సాధికారతకు ప్రత్యేక దృష్టి సారిస్తం**
**- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఏ జోష్ణ పరమేష్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని పోలిశెట్టి పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ఏ జోష్ణ ప్రచారంలో తమదైన శైలిలో దూసుకొని వెళ్తున్నారు. బుధవారం పోలిశెట్టి పల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పరంగా అందే ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని ఏ జోష్ణ పరమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోష్ణ మాట్లాడుతూ ఒక్క మారు సర్పంచిగా తమను గెలిపిస్తే, పోలిశెట్టిపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె స్పష్టం చేశారు. గ్రామంలో మహిళా సాధికారతకు ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి చెందే విధంగా మహిళలకు తోడ్పాటు అందిస్తామని ఏ జోష్ణ పరమేష్ వ్యాఖ్యానించారు. గతంలో మేము గ్రామంలో ఎన్నోసేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పేద ప్రజలకు దుప్పట్ల పంపిణీ విద్యార్థులకు పెన్నులు బుక్స్ అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సర్పంచ్ గా ఎన్నికయితే గ్రామంలో విద్యా వైద్యం, యువకులకు ఉపాధి కల్పించడమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. గ్రామంలో అభివృద్ధి లో భాగంగా సిసి రోడ్లు డ్రైనేజీల అభివృద్ధికి శ్రీకారం చుట్టుతామన్నారు. నేను చదువుకున్న వ్యక్తిని కాబట్టి పోలిశెట్టి పల్లి గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే, పోలిశెట్టిపల్లి గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు వచ్చే విధంగా తమ పాలనను అందిస్తామని ఈ సందర్భంగా ఏ జోష్ణ గుర్తు చేశారు. ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు , కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

## ప్రచారంలో దూసుకెళ్తున్న.. కాంగ్రెస్ అభ్యర్థి కేతావత్ లక్ష్మి ధర్మానాయక్

**- ఒక్కసారి సర్పంచ్గా గెలిపించండి**
**-గ్రామంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేస్తాం**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి**

నాగర్ కర్నూల్ జిల్లా బొమ్మనపల్లి గ్రామంలో కేతావత్ లక్ష్మీ ధర్మానాయక్ గ్రామంలో ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం బొమ్మనుపల్లి గ్రామంలోని అన్ని వార్డుల్లో గ్రామ మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించగా గ్రామ ప్రజలు సర్పంచ్ అభ్యర్థిని బ్రహ్మరథం పట్టారు. అనంతరం కేతావత్ లక్ష్మీ ధర్మానాయక్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తమని పెద్ద మనసుతో గ్రామ సర్పంచ్ గా దీవించి గెలిపించాలని కేతావత్ లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తామని గ్రామ ప్రజలకు భరోసా కల్పించారు. ప్రచార కార్యక్రమంలో ఆమె వెంట గ్రామ మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**-ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ : డిసెంబర్ 10ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు.పంచాయతి ఎన్నికలలో భాగంగా బుధవారంనాగర్ కర్నూల్ మండల పరిధిలోని చందుబట్లగ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మడ్డి తిరుపతయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వార్డ్ సభ్యులను అధిక మెజారిటీతో గెలిపించి గ్రామఅభివృద్ధికి సహకరించాలని అన్నారు.గ్రామాలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్నా,సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్న కేవలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వల్లే అవుతుందని ఇందుకుగాను



గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులను మంచి మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



